## బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులను ఖండిస్తున్నాం



ఎర్రోల్ల శ్రీనివాస్‌ను పరామర్శిస్తున్న జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు మన్సూర్, మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి

శివ్వంపేట, డిసెంబర్ 26: బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులను ఖండిస్తున్నామని జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు మన్సూర్ అన్నారు. గురువారం తెలంగాణ ఉద్యమకారుడు ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్టు చేయడంతో మాసాబ్‌ట్యాంక్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఆయనను కలిశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడితే కక్ష సాధింపుతో అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. ఆయన వెంట శివ్వంపేట మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి ఉన్నారు.

## ఎస్సై మృతితో కొల్చారంలో విషాదం



సాయికుమార్ (ఫైల్)

కొల్చారం, డిసెంబర్ 26: కామారెడ్డి జిల్లా భిక్కనూర్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సాయికుమార్ అనుమానాస్పదంగా మృతి చెందాడు. దీంతో అతని సొంత గ్రామం కొల్చారంలో విషాదఛాయలు అలుముకొన్నాయి. కొల్చారం గ్రామానికి చెందిన సాతెల్లి అంజయ్య కుమారుడు సాయి కుమార్. 2014లో ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలు రాశాడు. ముందుగా కానిస్టేబుల్‌గా, ఆ తర్వాత వెలువడిన ఎస్సై ఫలితాల్లో సాయికుమార్ ఎస్సైగా ఎంపికయ్యాడు. 2018లో మొదటిసారి జగదేవ్‌పూర్‌లో విధులు నిర్వహించాడు. అనంతరం చిన్నకోడూరు, బీబీ పేటలో విధులు నిర్వహించి, భిక్కనూర్‌కు బదిలీ అయ్యాడు. సాయికుమార్ చిన్న బాబాయి లక్ష్మీనారాయణ కూడా పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గ్రామంలో ప్రతి ఒక్కరితో కలగొలుపుగా ఉంటూ, వివిధ యువజన సంఘాల సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడు. సాయికుమార్‌కు భార్య మహాలక్ష్మి, ఒక కుమారుడు, చెల్లెలు భవానీ ఉన్నారు. సాయి కుమార్ మృతితో బంధువులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. కొల్చారంలో సాయికుమార్ అంత్యక్రియలకు పోలీస్ అధికారులు భారీ సంఖ్యలో హాజరై నివాళులర్పించారు. ఎస్సై సాయి కుమార్ మృతి గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి గురువారం సాయంత్రం అతని నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఉదయ్ కిరణ్



ఉదయ్‌కిరణ్

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 26: ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కొల్చారం మండల కేంద్రానికి చెందిన ఉదయ్ కిరణ్ రెండోసారి నియామకమయ్యాడు. రెండు రోజులుగా సిద్దిపేటలో జరిగిన ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి, ఉదయ్‌కిరణ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## అమిత్‌షా రాజీనామా చేయాలి



అమిత్‌షా డిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత, బహుజన సంఘాల నాయకులు

తూప్రాన్, డిసెంబర్ 26: అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంత్రి అమిత్‌షా బేషరతుగా మంత్రిత్వ శాఖకు రాజీనామా చేయాలని ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోళ్ల రవి బాబు అన్నారు. గురువారం తూప్రాన్ బస్టాండ్ ఎదురుగా దళిత, బహుజన సంఘాల నాయకులతో కలిసి అమిత్‌షా దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి సుమన్, నాయకులు జుర్రు సుధాకర్ యాదవ్, ఈరపట్నం నరేశ్, డప్పు లక్ష్మణ్, రమేశ్, చంద్రమౌళి, లక్ష్మి, చంద్రమౌళి యాదవ్, లక్ష్మీ యాదవ్, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న అయిత పరంజ్యోతి

చేగుంట, డిసెంబర్ 26: చేగుంట పట్టణానికి చెందిన చెందిన పొట్టి సత్యనారాయణ గురువారం మృతి చెందాడు. బాధిత కుటుంబానికి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు అయిత పరంజ్యోతి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ చేగుంట పట్టణ అధ్యక్షుడు ఎర్ర యాదగిరి, స్థానికులు పుర్ర చంద్రయ్య, పొట్టి పోచయ్య, వెంకటి, శ్రీను, బాబు, బక్క మైసయ్య, నర్సింహులు, బాలేశ్, మ్యాతరి నాగరాజు న్నారు.

## బడుగుల ఆశాజ్యోతి కేవల్ కిషన్



చేగుంట,డిసెంబర్26: చేగుంట మండలం పోలంపల్లి చౌరస్తాలోని కేవల్ కిషన్ సమాధుల వద్ద సీపీఎం జెండాను ఎగుర వేస్తున్న సీపీఎం నాయకులు

# కాలం చెల్లిన మందులతో నీటి కలుషితం

- ఇష్టారీతిగా మెడిసిన్ వ్యర్థాలు పడేస్తున్న దుకాణాదారులు
- లింగంకుంట తాగునీటిని కలుషితం చేస్తున్న నిర్వాహకులు



లింగం కుంటలో మెడిసిన్ వ్యర్థాలు



మెడిసిన్ వ్యర్థాలను పడేసిన ఫార్మా డిస్ట్రిబ్యూటర్

రామాయంపేట, డిసెంబర్ 26: పట్టణ శివారులోని కేసీఆర్ కాలనీ వెనుక ఉన్న లింగం కుంటలో మెడికల్ వ్యర్థాలను యధేచ్చగా డిస్ట్రిబ్యూటర్లు పడేస్తున్నారు. కొంతకాలంగా రామాయంపేటకు చెందిన మెడికల్ దుకాణాదారులు కాలం చెల్లిన మందులను లింగంకుంటలో పడేస్తున్నారని కేసీఆర్ కాలనీవాసులు చెబుతున్నారు. లింగంకుంట నీటిలో మెడికల్ వ్యర్థాలు వేసి, వాటి డబ్బాలు అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. మెడిసిన్ వ్యర్థాలు కుంటలో పడేయడంతో కాలనీకి వచ్చే తాగునీరు, బోరు బావుల నుంచి కాలుషిత నీరు వస్తున్నది. వారిని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# రెగ్యులర్ టీచర్లను కేజీబీవీలకు పంపొద్దు



ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెలో మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్‌గౌడ్



సామ్యానాయక్

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 26: రెగ్యులర్ ఉపాధ్యాయులను కేజీబీవీలకు డిప్యుటేషన్‌పై పంపొద్దని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్‌గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్ ఎదుటు ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టుతున్న నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కేజీబీవీలకు ఎంఆర్సీలకు డిప్యుటేషన్‌పై పంపాలనే ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పీసీసీ అధ్యక్షుని హోదాలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హన్మకొండ సభలో హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ ప్రకారం ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు పోచయ్య, శివప్రసాద్, వేణుగోపాల్, సత్యనారాయణ, మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సాపూర్‌లో..**

నర్సాపూర్, డిసెంబర్ 26: రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ల స్థానంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల డిప్యూటేషన్లను ప్రభుత్వం విరమించుకోవాలని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవని, సమాన పనికి సమాన వేతనం ఉండాలని సుప్రీం కోర్టు గతంలో చాలా సందర్భాల్లో చెప్పిందన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

## వనదుర్గామాత ఆలయాన్ని అపవిత్రం చేశారు: బీజేపీ



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 26: ముఖ్యమంత్రి ఏడుపాయల పర్యటనలో భాగంగా వనదుర్గామాత ఆలయ ప్రాంగణాన్ని కాంగ్రెస్ జెండాలతో అపవిత్రం చేశారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ విమర్శించారు. గురువారం బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వనదుర్గా ఆలయాన్ని కాంగ్రెస్ కార్యాలయంగా వాడుకున్న నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొల్చారం మండలం కిష్టాపూర్ వద్ద రోడ్లపై ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ఫ్లెక్సీలతో ఇద్దరు యువకులు మృతి చెందారన్నారు. వీరి మృతికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలన్నారు. అల్లు అర్జున్‌పై నమోదు చేసిన కేసు మాదిరిగానే సీఎంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు రాజేందర్, కాశీనాథ్, ప్రసాద్, ఎంఎల్ఎన్ రెడ్డి పాల్గొన్నారు.

## కేవల్ కిషన్‌కు ఘన నివాళి



కేవల్ కిషన్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 26: కామ్రేడ్ కేవల్ కిషన్ 64వ వర్ధంతిని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ విగ్రహానికి గురువారం నివాళులల్పించారు. కార్యక్రమంలో నాయకులు బండ నరేందర్, గోపాలకృష్ణ, లక్ష్మణ్, సుధాకర్, గోవిందరాజ్, నాగులు, విజయ్, సురేశ్‌శేఖర్ రవీందర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**రామాయంపేటలో..**



కేవల్ కిషన్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రామాయంపేట, డిసెంబర్ 26: కేవల్ కిషన్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. కేవల్ కిషన్ తన వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచాడన్నారు. కార్యక్రమంలో పుష్ప, స్వామి ఉన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు సర్వం సిద్ధం



రాష్ట్ర స్థాయికి ఎంపికైన జిల్లా క్రీడాకారులు

- జిల్లా నుంచి రాష్ట్రస్థాయికి 365 మంది క్రీడాకారులు
- నేటి నుంచి జనవరి 2 వరకు పోటీలు
- కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు సిద్ధమవుతున్నట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. మొదటిసారిగా గ్రామీణ స్థాయి నుంచి నిర్వహిస్తున్న ఈ పోటీలు గ్రామ, మండల, జిల్లా స్థాయి పూర్తి చేసుకుని ఈ నెల 27 నుంచి జనవరి 2 వరకు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించుకోనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో భాగంగా యువత కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, అత్య–పత్య క్రీడాకారులను గురువారం పంపించినట్లు తెలిపారు. వీరు మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో జరిగే రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారన్నారు. ఇప్పటికే ఆర్చరీ, అథ్లెటిక్స్, ఆత్య పత్య, బ్యాడ్మింటన్, చెస్, సైక్లింగ్, కబడ్డీ, హ్యాండ్ బాల్, కరాటే, ఖోఖో, కిక్ బాక్సింగ్, ఉసూ, బాక్సింగ్, సేపక్ తక్ర, సాఫ్ట్ బాల్, యోగా, టేబుల్ టెన్నిస్‌లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించి ఎంపిక చేసినట్లు తెలిపారు. అన్ని క్రీడల్లో కలిపి మొత్తం 199 మంది బాలికలు, 168 మంది బాలురు మొత్తం 367 మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయికి పంపించామన్నారు. కార్యక్రమంలో యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్స్‌కు ఉద్యోగోన్నతి



మెదక్ అర్బన్: ఉద్యోగోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్‌కు స్టార్‌ను పెడుతున్న ఎస్పీ



తూప్రాన్: ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డితో ఏఎస్ఐలుగా ఉద్యోగోన్నతులు పొందిన హెడ్ కానిస్టేబుళ్లు

మెదక్ అర్బన్, డిసెంబర్ 26: జిల్లాకు చెందిన ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లు ఏఎస్సైగా ఉద్యోగోన్నతి పొందినట్లు ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొంతకాలంగా ప్రమోషన్ గురించి ఎదురు చూస్తున్న హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్సైలుగా ప్రమోషన్స్ రావడంతో ఆనందం వ్యక్తం చేశారన్నారు. ఉద్యోగోన్నతి పొందిన వారిలో తూప్రాన్ పీఎస్ నుంచి ఎండీ ఉమర్, ఎస్‌కె జానీ భాష, రాచప్ప రేగోడ్ పీఎస్ నుంచి ఉద్యోగోన్నతి పొందిన వారికి ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.

**తూప్రాన్‌లో..**

తూప్రాన్, డిసెంబర్ 26: తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుళ్లు ఎండీ ఉమర్ (1990 బ్యాచ్), షేక్ జానీ పాషా (1992 బ్యాచ్)లు ఏఎస్ఐలుగా పదోన్నతి పొందారు. ప్రమోషన్ పొందిన కానిస్టేబుళ్ళకు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఏఎస్ఐ స్టార్ సింబల్స్‌ను పెట్టి, అభినందించినట్లు తూప్రాన్ ఎస్ఐ శివానందం వెల్లడించారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 26: జిల్లా కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో ప్రధాన పూజారి రాజు శర్మ ఆధ్వర్యంలో గురువారం మహాపడి పూజను వైభవంగా నిర్వహించారు. ఈ పూజలో అయ్యప్ప స్వాములతో పాటు ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్ కృష్ణారెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజూ మెదక్ చర్చిలో భక్తుల సందడి



చర్చి ఎదుట సందడి చేస్తున్న చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు



చర్చి ఎదుట సెల్ఫీలు దిగుతున్న నాగలాండ్, మణిపూర్‌కు చెందిన యువతీ యువకులు



చర్చి ప్రాంగణంలోని దుకాణాల వద్ద సందడి చేస్తున్న ఆయా ప్రాంతాల భక్తులు

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 26: మెదక్ చర్చిలో రెండో రోజూ గురువారం క్రిస్మస్ సందడి నెలకొన్నది. క్రిస్మస్‌ను పురస్కరించుకుని వచ్చిన భక్తులు తరలివెళ్తున్నారు. ఏసయ్య సన్నిధికి భక్తులు విచ్చేసి ప్రార్థనలు చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. చర్చి ప్రేసిబేటరీ ఇన్‌చార్జి రెవరెండ్ శాంతయ్య, చర్చి గురువులు డేవిడ్, శ్రీనివాస్, జైపాల్ భక్తులను ఆశీర్వదించారు. భక్తులకు చర్చిలోని వసతి గృహాలు, కాటేజీలు లభించకపోవడంతో చెట్ల కిందే వంటావార్పు చేసుకున్నారు. బాక్సింగ్ డేను పురస్కరించుకుని చర్చి ప్రాంగణంలో కమిటీ సభ్యులు కేక్ కట్ చేశారు. క్రిస్మస్‌ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రంగుల రాట్నాలు కనువిందు చేశాయి. చిన్నారులు, యువతను ఆకర్షించాయి. దుకాణాలు కళకళలాడుతున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్చి ప్రాంగణంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు గంట సంపత్, సంశాన్ సందీప్, సువన్‌డగ్లస్, గెలెన్ చిత్తరంజన్, జాన్సన్, వికాస్, పాస్టర్ డేవిడ్, సత్యం పాల్ యాది తదితరులు పాల్గొన్నారు.



చర్చి లోపల భక్తులను ఆశీర్వదిస్తున్న పాస్టర్లు



బాక్సింగ్ డే కేక్ కట్ చేస్తున్న చర్చి కమిటీ సభ్యులు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



జయా రాంరెడ్డికి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

చిలిపిచెడ్, డిసెంబర్ 26: ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి వరం లాంటిదని ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చండూర్‌కు చెందిన ఎ.ఆనంద్‌కు రూ.60 వేలు, యూ.రాణికి రూ.22500 వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకుడు జయా రాంరెడ్డికి ఎమ్మెల్యే అందజేశారు. ఆయన వెంట మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం



నవీన్ (ఫైల్)

రామాయంపేట, డిసెంబర్ 26: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాతూరు గ్రామ శివారులో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రామాయంపేట మండలం దామరచెరువు గ్రామానికి చెందిన రాయిలాపూర్ నవీన్ (26) బుధవారం మెదక్‌లో క్రిస్మస్ వేడుకలు వీక్షించేందుకు వెళ్లాడు. గురువారం తెల్లవారుజామున తిరుగు ప్రయాణంలో పాతూరు గ్రామం దాటగానే మార్గమధ్యంలో బైక్ అదుపుతప్పి హైటెన్షన్ విద్యుత్ పోల్‌కు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. విషయం తెలుసుకున్న దామరచెర్వు గ్రామస్తులు, కుటుంబీకులు ఘటనా స్థలికి చేరుకుని బోరుమన్నారు. మృతుడు నవీన్ హైదరాబాద్‌లో బీటెక్ చదువుతున్నాడు. విషయం తెలుసుకున్న మెదక్ రూరల్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ పడాల శివప్రసాద్‌రావు, మాజీ ఎంపీటీసీ పాకాల లతా చంద్రశేఖర్‌రావు కోరారు.

## కుక్కను తప్పించబోయి వ్యక్తి మృతి



మాంజ్య మృతదేహం

తూప్రాన్, డిసెంబర్ 26: అడ్డొచ్చిన కుక్కను తప్పించబోయి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి కింద పడి తీవ్ర గాయాలపాలై, దవాఖానలో చికిత్స పొందుతూ, పరిస్థితి విషమించి మృతి చెందిన ఘటన తూప్రాన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. తూప్రాన్ ఎస్ఐ–2 యాదగిరి కథనం ప్రకారం.. మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయిపల్లి గ్రామం, నడిమి తండాకు చెందిన మాలోతు మాంజ్య (70) గురువారం మధ్యాహ్నం ఒంటి గంటకు టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై మాసాయిపేట స్టేషన్ నుంచి తూప్రాన్ వైపునకు బయలుదేరాడు. మధ్యాహ్నం మార్గమధ్యలో కాఫీడే దాటిన తర్వాత యూటర్న్ సమీపంలోకి రాగానే కుక్క అడ్డం వచ్చింది. దీంతో కుక్కను తప్పించే యత్నంలో మాలోతు మాంజ్య టీవీఎస్ ఎక్సెల్ అదుపుతప్పి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలపాలైన మాంజ్యను అంబులెన్స్‌లో తూప్రాన్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. మృతుడి కుమారుడు మాలోతు పర్శ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని గొర్రె మృతి



రోదిస్తున్న కాపారి

చిలిపిచెడ్, డిసెంబర్ 26: నర్సాపూర్ డిపో టీజీ 35జడ్ 0024 గల బస్సు డ్రైవర్ సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ అజాగ్రత్తగా నడపడంతో చండూర్‌కు చెందిన పాతూరి యాదయ్య గొర్రెను ఢీకొన్నది. దీంతో గొర్రె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన గౌతాపూర్ గేట్ సమీపంలో గురువారం జరిగింది.

## జనవరి 8 నుంచి క్రికెట్ పోటీలు

రామాయంపేట, డిసెంబర్ 26: జనవరి 8వ తేదీ నుంచి ఆర్‌పీఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జొన్నల బాలు తెలిపారు. గురువారం రామాయంపేట ప్రభుత్వ కళాశాల మైదానాన్ని పరిశీలించి, మట్లాడారు. ఈ పోటీల్లో 32 టీంలు పాల్గొంటాయన్నారు. ప్రాక్టీస్ చేసుకునేవారు రోజూ శిక్షణ పొందవచ్చన్నారు. సమావేశంలో నిర్వాహకులు బసన్నపలి మల్లేశం, ఉమామహేశ్వర్, రాంకి, నాంపల్లి, వికాస్ తదితరులు ఉన్నారు.

## మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక



విజయేందర్
జిల్లా చైర్మన్

మెదక్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యవర్గాన్ని మెదక్‌లోని స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ సుం దర్ ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా చైర్మన్‌గా వై.విజయేందర్ లివింగ్ స్టన్, కో కన్వీనర్‌గా రాజిరెడ్డి, జిల్లా కోశాధికారిగా సుగుణాకర్, జిల్లా కో చైర్మన్లుగా దిగంబర్, రమేశ్, శ్రీనివాస్, మధుమోహన్, లిల్లీ గ్రేసీ, సునంద, శోభారాణి, మహమ్మద్ అలీ, జిల్లా కో కన్వీనర్లుగా కృష్ణవేణి, పల్లవి, రాజమణి, మరియ, శ్రీనివాస్, రాణి, వంశీధర్‌రెడ్డి, తన్వీర్ సుల్తానా, కృష్ణాగౌడ్, మహమ్మద్ షఫీ, యాదయ్య, ఈశ్వర్ గౌడ్, తులసిని ఎన్నుకున్నారు.